
జిల్లాకేంద్రంలో బహుమతులు అందజేస్తున్న ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి


జిల్లాకేంద్రంలో జెండా పండుగలో పాల్గొన్న సుప్రభాత్ హెల్త్ క్లబ్ సభ్యులు


దేశ నాయకుల వేషధారణలో మహబూబ్‌నగర్ మౌంట్‌బాసిల్ హైస్కూల్ విద్యార్థులు

మురిసిన తిరంగా..

- అట్టహాసంగా స్వాతంత్య్ర దినోత్సవం
- వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి, నెట్‌వర్క్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. వాడవాడలా విద్యార్థుల ప్రభాత్‌భేరీ మొదలుకొని ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇచ్చారు.

- జిల్లాకోర్టులో ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి, బార్ అసోసియేషన్‌లో అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, జైలులో సూపరింటెండెంట్ వెంకటేశం, డీఎస్పీ కార్యాలయంలో వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వోలో కృష్ణ, పాలమూరు మెడికల్ కళాశాలలో డైరెక్టర్ రమేశ్, జనరల్ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ మాధవి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంపై ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, టీఎన్‌జీఓ భవన్‌లో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, క్రిస్టియన్‌కాలనీ కమ్యూనిటీ హాల్ ఆవరణలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, శ్రీచైతన్య స్కూల్‌లో ప్రిన్సిపాల్ శ్రీధర్ జెడ్పీ కార్యాలయంపై సీఈఓ వెంకట్‌రెడ్డి, పీయూలో వీసీ శ్రీనివాస్, మహబూబ్‌నగర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కరుణశ్రీ, అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఘన్సీరామ్, రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో సబ్ రిజిస్ట్రార్ మొహమ్మద్ హమీద్, గిరిజన భవన్‌లో గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, మహబూబ్‌నగర్ ఫస్ట్ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మెప్మా కార్యాలయం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కార్పొరేషన్ ఆవరణలో ఎంప్లాయిస్, వాటర్‌వర్కర్స్ యూనియన్ నాయకులు, ప్రెస్‌క్లబ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మౌంట్ బాసిల్ పాఠశాలలో ప్రిన్సిపల్ సోమశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చంద్రకళ వెంకటయ్య, డైరెక్టర్లు శిరీష ప్రవీణ్, పూజిత మోహన్‌రెడ్డి, సుశాంత్‌కృష్ణ పాల్గొన్నారు.
- రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఎస్‌ఐ శివానందంగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మితోపాటు మల్లేపల్లి, రాయపల్లి, తిర్మలాపూర్, చొక్కంపేట్ జీపీ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.
- నవాబుపేట మండలంలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఆయా కార్యాలయాలపై మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు.
- చిన్నచింతకుంట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్లయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ రాజేష్‌ఖన్నా, పీహెచ్‌సీలో డాక్టర్ శిరీష, జీపీలపై ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జెండాను ఎగురవేశారు.


స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నచింతకుంట విద్యార్థులు

- దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాసరావు, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కథలప్ప, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ నాగన్న, మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కమిషనర్ నరేశ్‌బాబు, రైతువేదిక వద్ద ఏఓ రాజేందర్ అగర్వాల్, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి శరత్‌చంద్ర, ఎమ్మార్సీ వద్ద ఎంఈఓ బలరాం జాతీయ జెండాలను ఎగురవేశారు.
- భూత్పూర్ కేజీబీవీలో సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా అడ్వకేట్ భగవాన్ శ్రీ అనంత విష్ణుప్రభు, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో కార్యాయలం ఎదుట ప్రత్యేకాధికారి వేణుగోపాల్, మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ నూరుల్ నజీబ్, సీఐ కార్యాలయం ఎదుట సీఐ రామకృష్ణ, పోలీస్టేషన్ ఎదుట ఎస్‌ఐ చంద్రశేఖర్, విండో కార్యాలయం ఎదుట చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డితోపాటు మండలంలోని పాఠశాలల ఎదుట హెచ్‌ఎంలు జెండా ఎగరవేశారు.
- జడ్చర్ల మున్సిపాపల్ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జెండాలను ఎగురవేశారు. బాదేపల్లి జెడ్పీహైస్కూల్ బాలుర వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత ఎన్‌సీసీ క్యాడెట్లతో గౌరవ వందనం స్వీకరించారు.
- హన్వాడ తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ, పీహెచ్‌సీ, వెటర్నరీ, పాఠశాలలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కిష్ట్యానాయక్ పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.10 వేల చొప్పున పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- గండీడ్ ఎంపీడీఓ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సంజీవ్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, మహిళా సమాఖ్యపై అధ్యక్షురాలు సత్యమ్మ, ఎంఈఓ కార్యాలయంపై ఎంఈఓ జనార్దన్, సీఏసీఎస్‌పై చైర్మన్ లక్ష్మీనారాయణ, బీసీ హాస్టల్‌పై వార్డెన్ కృష్ణ, పీహెచ్‌సీపై మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే వెన్నాచేడ్, గండీడ్, కొంరెడ్డిపల్లి, పగిడ్యాల్, బల్సుర్‌గొండ, సల్కర్‌పేట్, రంగారెడ్డిపల్లి, పెద్దవార్వాల్, చిన్నవార్వాల్, జక్లపల్లి, జానంపల్లి జీపీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పోస్టాఫీసులపై జెండాను ఎగుర వేశారు.
- మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శివనాగేశ్వర్‌నాయుడు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ గీతాంజలి, తహసీల్దార్ కార్యాలయంపైన తహసీల్దార్ యూపి రాజు, సింగిల్‌విండో కార్యాలయం వద్ద చైర్మన్ శ్రీనువాస్‌రెడ్డి, కేజీబీవీ వద్ద ప్రత్యేకాధికారిణి కవిత జెండాను ఎగురవేశారు.
- అడ్డాకుల, మూసాపేట మండలాల్లో శుక్రవారం స్వాతంత్ర వేడుకలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగుర వేసి వందనం సమర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
- మహమ్మదాబాద్ తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, పోలీస్టేషన్‌పై ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి, ఎంఈఓ కార్యాలయంపై ఎంఈఓ రాజునాయక్, వ్యవసాయ కార్యాలయంపై ఏఓ నరేందర్ జెండాలను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ఆటాపాటలతో నృత్యాలతో అలరించారు.


పీయూలో జెండా ఎగురవేస్తున్న వీసీ శ్రీనివాస్


గిరిజన సేవా సంఘం కార్యాలయంలో..


కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో..


మహమ్మదాబాద్‌లో విద్యార్థినుల ప్రదర్శన


రూరల్ మండలం చౌదర్‌పల్లిలో..


మిడ్జిల్ కేజీబీవీలో ప్రత్యేకాధికారిణి కవిత


భూత్పూర్ కేజీబీవీలో..



దేవరకద్ర పీహెచ్‌సీ వద్ద..


అడ్డాకులలో విద్యార్థుల ప్రదర్శన


దేవరకద్ర తహసీల్దార్ కార్యాలం వద్ద..


శ్రీచైతన్య స్కూల్‌లో..


టీజీఓ కార్యాలయంపై..


చిన్నచింతకుంట తహసీల్దార్ కార్యాలయంలో..


రాజాపూర్ పోలీస్‌స్టేషన్‌లో..


హన్వాడలో ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ


నవాబుపేటలో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

క్లుప్తంగా

దేశ సమైక్యతను చాటుకోవాలి



పాలమూరు: దేశ సమైక్యతను చాటేందుకు ప్రతిఒక్కరూ చొరవ తీసుకోవాలని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ హాజరై మాట్లాడారు. స్వాతంత్య్రం కోసం పోరాటం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. కార్యక్రమంలో పద్మజారెడ్డి, బాలరాజు, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి



జడ్చర్ల టౌన్: స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు మరిచిపోలేనివని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని పాతబజార్ గాంధీచౌక్, పీఏసీఎస్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినం వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, వార్డు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్యాలకనుగుణంగా పనిచేయాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణతోపాటు క్యాంప్ కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి జిల్లా అధికారి భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, నర్సింహారెడ్డి, జెడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, ఏఓ సువర్ణరాజ్ పాల్గొన్నారు.

స్వతంత్ర ఫలాలు ప్రజలకు చేరాలి



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): స్వతంత్ర ఫలాలు ప్రజలకు చేరేలా ప్రభుత్వం కృషి చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్ర వారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు ఆంజనేయులు, గణేశ్, శివరాజు, మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నవకాంత్, అన్వర్, రామ్‌లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను ఆదుకోవాలి

జడ్చర్ల టౌన్: వ్యవసాయేతర కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేతాజీ చౌరస్తాలోని వ్యవసాయేతర అడ్డమీది కూలీల జీవన స్థితిగతులపై సర్వే నిర్వహించారు. కార్మికులు అచ్చంపేట, నాగర్‌కర్నూలు, బిజినేపల్లి, గద్వాల, నారాయణపేట, కోయిలకొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి జడ్చర్ల నగరానికి కూలీ పనులు చేసేందుకు వస్తున్న పరిస్థితి ఉందన్నారు. వారంతా జడ్చర్లలోనే ఇళ్లు అద్దెకు తీసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం


డీసీసీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎందరో మహనీయుల పోరాటం, త్యాగఫలమే దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. హరిత విప్లవం, క్షీరవిప్లవం, ఎన్నో భారీ ప్రాజెక్టులను నిర్మించి దేశాన్ని అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపి ప్రపంచంతో పోటీపడేలా అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. వారి బాటలో రైజింగ్ తెలంగాణ నినాదాంతో ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంత, ఎన్‌పీ.వెంకటేశ్, చంద్రకుమార్‌గౌడ్, అరవింద్‌రెడ్డి, అన్వర్‌పాషా పాల్గొన్నారు.

రైతులకు సేవలు అందించాలి

దేవరకద్ర/చిన్నచింతకుంట: సేవా కేంద్రాల ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలతోపాటు ఇతర సేవలను అందించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కోరారు. దేవరకద్ర మున్సిపాలిటీలోని గోప్లాపూర్, చిన్నచింతకుంట మండలం లాల్‌కోటలో అగ్రికల్చర్ కో–ఆపరేటీవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాకా రైతుసేవా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు యూరియా, ఇతర ఎరువులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమంలో ఏజీఎస్ ఎమ్‌డీ సాంబశివారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి అరవింద్‌రెడ్డి, కురుమూర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, దేవరకద్ర, కొకుంట్ల మండలాధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాజశేఖర్, తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, రాంపాండు, చంద్రమౌలి తదితరులు పాల్గొన్నారు.

కోటి కుంకుమార్చనకు విశేష స్పందన



స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో కొత్తబ్రిడ్జి వద్ద నీలకంఠ మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి కోటికుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రవణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన చేశారు. అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌దేశ్‌పాండే మాట్లాడుతూ.. శ్రావణ మాసం పవిత్రమైందని, అందరూ సుఖసంతోషాలు, సౌభాగ్యాలతో ఉండాలని రాష్ట్ర వ్యాప్తంగా కోటి కుంకుమార్చన చేస్తున్నట్లు తెలిపారు. సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ మాట్లాడుతూ కోటి కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

చెరువు కట్ట పరిశీలన

హన్వాడ: మండలకేంద్రంలోని పెద్దచెరువుకు గండీ పడే ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పెద్దచెరువు కట్టపై పగుళ్లు ఏర్పడి మట్టి కొట్టుకుపోయింది. దీంతో సుమారు 20మీటర్ల లోతు వరకు మట్టి కూరుకుపోయి డొయ్య ఏర్పడింది. వర్షాలకు చెరువుకట్టకు గండీ ఏర్పడి భారీ నష్టం వాటిల్లే ప్రమాదాన్ని శుక్రవారం స్థానికులు తహసీల్దార్ కిష్ట్యానాయక్‌కు తెలిపారు. స్పందించిన తహసీల్దార్ వెంటనే ఇరిగేషన్ ఏఈ తౌఫిక్‌కు సమాచారం ఇవ్వడంతో చెరువుకట్టను పరిశీలించారు. గండీని పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మండలంలో 80శాతం చెరువులు అలుగులు పారుతున్నాయన్నారు. నోటీఫైడ్ చెరువులు కూడా అలుగులు పారే వీలుందని తెలిపారు.



పాఠశాల ప్రారంభం

నవాబుపేట: మండలంలోని ఊరంచుతండాలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సహకారంతో పాఠశాల ప్రారంభమైంది. తండాలో ఇద్దరు ఉపాధ్యాయులతోపాటు 23మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభమైంది. స్వాతంత్య్ర దినోత్సవం వేళ తండాలో పాఠశాల ప్రారంభించడంతో గిరిజనులు ఆనందానికి అవధుల్లేవు. కార్యక్రమంలో ఎంఈఓ నాగ్యానాయక్, శంకర్‌నాయక్, గోపాల్‌నాయక్, రఘువీర్‌శర్మ, రాములు, సత్యం, బాలస్వామి, రమేశ్, చందూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి నివాళి

నవాబుపేట: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ ఆవిర్భావంలో కీలక ఘట్టానికి అంకుర్పాణ చేసిన శ్రీకాంతాచారికి సరైన గుర్తింపు ఇవ్వాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శ్రీకాంతాచారి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరభోజయ్యచారి, పాండురంగాచారి, వెంకటయ్యచారి, శ్రీనివాస్, గణేశ్, రాఘవేంద్రచారి, సుధాకర్, ఆనంద్, శ్రీనివాస్, కేశవులు, బ్రహ్మం ఉన్నారు.

గ్రంథాలయం ఏర్పాటు

చిన్నచింతకుంట: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని మండలంలోని పర్దిపురం ఎస్సీకాలనీలో శుక్రవారం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ్రామ పెద్దలు, అంబేడ్కర్ యువజన సంఘం, రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రాజు, గ్రామస్తులు చంద్రన్న, ఎర్రన్న, ఎస్‌ఎం ఖలీల్, యాదగిరి, శివకుమార్, వెంకటేశ్, వేణుగోపాల్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

గండీడ్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద శుక్రవారం జాతీయ జెండావిష్కరణ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి చైర్మన్ లక్ష్మీనారాయణ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పీఏసీఎస్ చైర్మన్‌ల పదవికాలం పెంచినందుకుగాను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు ఉట్లోత్సవం

మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం 4:00 గంటలకు ఉట్లోత్సవం నిర్వహిస్తునట్లు నిర్వాహకులు వరదరాజుదాస్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీచర్స్‌కాలనీ ఇస్కాన్ సెంటర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ప్రభూజీలతో కలిసి ఆయన విడుదల చేశారు. 17న ఉదయం 5గంటలకు మంగళహారతి, నందనోత్సవం, ఇస్కాన్ వ్యవస్థాపకుడు కృష్ణ కృపామూర్తి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులవారి వ్యాసపూజా మహోత్సవం ఉంటుందన్నారు.

పెద్దవాగులో వరద ప్రవాహం

అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లో విస్తరించి ఉన్న పెద్దవాగులో వరద ఉధృతి కొనసాగుతోంది. మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పెద్దవాగు పొంగి పొర్లుతోంది. వాగులో నిర్మించిన చెక్‌డ్యాంలు అలుగు పారుతున్నాయి. కొమిరెడ్డిపల్లి వద్ద చెక్‌డ్యాం నుంచి కాల్వ ద్వారా కొమిరెడ్డిపల్లి, పొన్నకల్, రాచాల చెరువులకు వరద నీళ్లు వెళ్తున్నాయి. అదేవిధంగా కందూర్ చెక్‌డ్యాం నుంచి గుడిబండ చెరువుకు కాల్వ ద్వారా వరద వెళ్తోంది. బలీదుపల్లి దాటిన తర్వాత వరద నీళ్లు దిగువనున్న సరళాసాగర్ ప్రాజెక్టుకు చేరుతున్నాయి.

ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహకాలు

దేవరకద్ర: మున్సిపాలిటీలోని జెడ్పీ బాలుర, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు భవిత ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐ మోహన్‌రెడ్డి సహకారంతో శుక్రవారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన నిశాచల, మౌనిక, భార్గవి, ఎన్.మౌనిక, బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన అభిజ్ఞాన్, బాలు, రామ్‌చరణ్, నరేశ్‌కు ఒక్కొక్కరికి రూ.1016ను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ కోకన్వీనర్ సలీం, సెక్రటరీ చెన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: కొకుంట్ల మండలం ముచ్చింతలకు చెందిన విద్యార్థిని మహేశ్వరికి గ్రామస్తుడు మహిపాల్‌రెడ్డి రూ.5వేల ప్రోత్సాహకాన్ని అందజేశారు. ముచ్చింతల ఉన్నత పాఠశాలలో గతేడాది పదోతరగతి చదివి అధిక మార్కులు సాధించి కొకుంట్ల మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు విద్యార్థినిని అభినందించారు.

విద్యుత్‌షాక్‌తో ఆవులు మృతి

రాజాపూర్: విద్యుత్‌వైర్ తెగిపడడంతో షాక్‌కు గురై నాలుగు పాడి ఆవులు మృతిచెందిన ఘటన శుక్రవారం బాలానగర్ మండలం తిర్మలగిరి పంచాయతీ పరిధిలోని బాల్యానాయక్ తండాలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శివానందం గౌడ్ కథనం ప్రకారం.. తండాకు చెందిన జర్పుల హన్మంతు గురువారం సాయత్రం తన ఆవులకు రోజూమాదిరిగా షెడ్డులో కట్టేసి ఇంటివచ్చాడు. శుక్రవారం ఉదయం అక్కడి వెళ్లి చూడగా.. నాలుగు ఆవులు మృతిచెంది ఉన్నాయి. సర్వీస్ వైర్ తెగి ఆవులపై పడడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు గుర్తించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

హన్వాడ: మండలంలోని ఇబ్రహీంబాద్ శివారులో శుక్రవారం రేషన్‌బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటేశ్ తెలిపారు. మహమ్మదాబాద్ మండలంలోని సంగాయపల్లి తండాకు చెందిన కాట్రావత్ శ్రీను ఆటోలో 3.5క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని జిల్లాకేంద్రానికి తరలిస్తున్నాడు. సమాచారం అందుకున్న సివిల్‌సప్లయ్ డీటీ ఆదిత్య రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను పట్టుకున్నారు. డీటీ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పూర్వవిద్యార్థుల విరాళం



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్ పాఠశాల పూర్వ విద్యార్థులు స్టడీ మెటీరియల్ విరాళంగా వచ్చారు. 1973–74 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్‌షిప్ కోసం సిద్ధమవుతున్న వారికి 30 సెట్ల మెటీరియల్‌ను అందజేశారు. వీటితోపాటు పాఠశాల రక్షణకు రూ.3లక్షల విలువైన గ్రిల్‌ను ఏర్పాటు చేశారు. దీంతో పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం అబ్దుల్‌బాసిత్ అభినందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రకాశ్, రమేశ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.